



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 05 డిసెంబర్ 2025


## పంచాయతీ ఎన్నికల్లో..

# "మనీ మద్యం" ?

**రిజర్వేషన్ గ్రామాల్లో షాడో సర్పంచులు గా ఉండాలని అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్న బడా నేతలు**

**అభ్యర్థుల భవితవ్యం నిర్ణయిస్తున్న ఆట**

**రిజర్వేషన్లతో సమీకరణల మార్పులు నాయకుల లెక్కలు**


**గ్రామాల్లో కోట్లు కుమ్మరించేందుకు సిద్ధం**

**డబ్బు ఉన్నవారే బలమైన అభ్యర్థులు పలుకుబడి నేతల గుట్టుచప్పుడు కాని వరసలు**

**అభివృద్ధి, సేవ పక్కనపెట్టి వర్గాలు కులాలు, ఆర్థిక బలం ఫ్యాక్టర్**

**ఎవరిని ఓటరు స్వీకరిస్తారు? 11న వెలువడే ఫలితాలపై ఉత్కంఠ**




**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఎన్నికల సందడి రాష్ట్రవ్యాప్తంగా జోరుగా సాగుతోంది. రిజర్వేషన్లు ఉన్న గ్రామంలో ఎవరి ఆర్థిక బలం ఎంత లెక్కలన్నీ వేసుకుంటూ స్థానికంగా రాజకీయంగా తలపండిన నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సామాజిక వర్గాల పెద్దల చర్చలు ఉత్కంఠ పెంచుతున్నాయి. అభ్యర్థుల ఎంపికలో అభివృద్ధి, సామాజిక సేవ కంటే డబ్బు మద్యం సమీకరణలే ప్రధాన ప్రమాణాలవుతున్నాయనే పరిస్థితి కనపడుతోంది. గ్రామాల్లో ఓటుకు రూ. 2,000 నుంచి రూ. 5,000 వరకు ఖర్చు పెట్టేందుకైనా సిద్ధంగా ఉన్నారని ప్రచారం సాగుతోంది. కొన్ని గ్రామాల్లో అయితే అభ్యర్థులు కోట్లలో డబ్బు కుమ్మరించేందుకు సిద్ధంగా ఉన్నారన్న

మిగతా 2 లో..

# ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలి

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో వైద్య జరిగిన ర్యాగింగ అరికట్టాలని నిరసనగా సిపిఐ ఏఐటీయూసీ బాబు జగ్జీవన్ రామ్ సమత సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద ర్యాగింగ్ భూతా దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ. రెహమాన్ మాట్లాడుతు జిల్లా లో నీ ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం నాడు జూనియర్ వైద్య మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ముగ్గురు సీనియర్ విద్యార్థులు హాస్టల్లోని తమ గదిలోకి పిలిచి అసభ్యంగా ర్యాగింగ్ కు పాల్పడ్డారని, తనపై జరిగిన అరాచకాన్ని తను ఇంటికి వెళ్లి పెద్దలతో చెప్పగా ర్యాగింగ్ చేసిన విద్యార్థులతో మాట్లాడుతుండగా ముక్కుమ్మడిగా గా ఇతర సీనియర్ విద్యార్థులు వారి ఇంటి పై వెళ్లడం దారుణం గతంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఇతర స్వచ్ఛంద సంస్థల వారు ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ కు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేసినప్పటికీని ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమైన విషయం రాష్ట్ర ప్రభుత్వం యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీని ఆ కమిటీలు సక్రమంగా పనిచేయకపోవడం వలన అధికారులు ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం వలన ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఉన్నత స్థాయి అధికారులు యాంటీ




మిగతా 2 లో..

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

## కలెక్టర్ కే. హైమావతి...



గ్రామపంచాయతీ ఎన్నికల 2025 ప్రక్రియలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ కె హైమావతి కుకునూరుపల్లి క్లస్టర్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుకునూరుపల్లి బొబ్బయిపల్లి ముద్దాపూర్ రామచంద్రపూర్ గ్రామాల నామినేషన్ల స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమావళి అనుసరిస్తూ క్లస్టర్లోని నామిని

మిగతా 2 లో..

# వర్ర కుంటలో హైడ్రా ఇరిగేషన్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సర్వే ప్రారంభం

**సర్వే రిపోర్టు ఆధారంగా చర్యలు**

**హైడ్రా సిఐ బాలగోపాల్**



**జిన్నారం మేజర్ న్యూస్:**

గ్రేటర్ బొల్లారం పరిధిలోని సర్వే సంఖ్య 83లో వర్ర కుంట కబ్జాకు గురైందని స్థానికుల ఫిర్యాదుల మేరకు గురువారం హైడ్రా అధికారులు రెవెన్యూ, ఇరిగేషన్, హైడ్రా శాఖల సమన్వయంతో సంయుక్త సర్వే చేపట్టాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సర్వేను ప్రారంభించారు. ఈ సర్వే ను హైడ్రా సీఐ బాలగోపాల్ , హైడ్రా ఏడి రాము కుంట కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. 2017 హెచ్ఎండిఏ లేక్స్ మ్యాపులో కుంట ఉందని ఫిర్యాదుదారులు రికార్డులను అధికారులకు చూపించారు. కాగా 2025 హెచ్ఎండిఏ లేక్స్ మ్యాప్ లో మాత్రం వర్ర కుంట ఆనవాళ్లు లేకుండా చేశారని ఆరోపించారు. చెరువులు కుంటల



మిగతా 2 లో..

# పంచాయతీ ఎన్నికల్లో "మనీ మద్యం" ?

(మొదటి పేజీ తరువాయి..)

మాటలు వినిపిస్తున్నాయి ప్రధాన పార్టీలలో పనిచేసిన నాయకుల పరిస్థితి కూడా మారిపోయింది. "ఏం అభివృద్ధి చేశారు?", "ఈసారి మాకు ఏ హామీలు?", "మా వర్గానికి ఏమి చేస్తారు?" అంటూ యువత, కుల సంఘాలు, వర్గాల పెద్దలు ప్రత్యక్షంగా హామీలు తీసుకొని మద్దతు ప్రకటిస్తున్నరు రిజర్వేషన్ వచ్చిన గ్రామాల్లో గతంలో పనిచేసిన నాయకులు ఇద్దరు వర్గాలుగా ఉండి పరస్పరం విభేదాలు ఉన్నాఈసారి అభ్యర్థులను గెలిపించేందుకు ఆశ్చర్యకరంగా కలిసిపోవడం రాజకీయాల్లో "శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు లేరనే" నిజాన్ని మళ్లీ నిరూపిస్తున్నట్లు కనిపిస్తోంది. కొంతమంది నేతలు డబ్బులున్న అభ్యర్థులను ఎంపిక చేసి, తమ పలుకుబడితో గెలిపించి, "షాడో సర్పంచ్" పాత్ర పోషించాలనే కోరికతో పనిచేస్తున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.ఎంత సేవ చేసినా, ఎంత అభివృద్ధి చేసినా ఈసారి ఆ పనులు లెక్కల్లోకే రావట్లేదని స్థానిక ప్రజల్లో చర్చ. అభ్యర్థుల సామాజిక వర్గం, వారి వద్ద ఉన్న ఆర్థిక బలం, వారి వెనుకనున్న నేతల ప్రభావమే ఎన్నికల గాలి దిశను నిర్ణయిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఒక గ్రామంలో అభివృద్ధి చేసిన నేత బలంగా ఉన్నా, పోటీ తీవ్రంగానే ఉంది. మరో గ్రామంలో సామాజిక సేవతో పేరు తెచ్చుకున్న వ్యక్తికి కూడా అదే పరిస్థితి.పార్టీలు కూడా తమ తమ అధికారాన్ని కాపాడుకునేందుకు కఠిన చర్యలకు వెనుకాడట్లేదు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు మద్దతు తెలపని వారికి పార్టీ నుంచి సస్పెన్షన్ విధించే అవకాశాలున్నాయన్న సమాచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.మొత్తానికిడబ్బు, వర్గ సమీకరణలు, పలుకుబడి నేతల ఒత్తిడులు ఇవే అన్ని గ్రామాల్లో ఎన్నికల వాతావరణాన్ని నిర్ణయిస్తున్నాయి. అభివృద్ధి చేసిన వారిని ఓటరు గౌరవిస్తారా? లేదా ఆర్థిక సమీకరణలే పైచేయి సాధిస్తాయా? అన్నది 11న వెలువడే ఫలితాలు స్పష్టంచేయనున్నాయి.



## శ్రీనివాస్ నాయక్ కు ప్రతిష్టాత్మక విజయ్ సమాన్ పురస్కారం

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

దంత వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న సిద్దిపేటకు చెందిన ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ప్రతిష్టాత్మక విజయ్ సమాన్ పురస్కారం వరించింది.నిస్వార్థ సేవలకు తమ వృత్తి నైపుణ్యంతో పాటు సామాజిక సేవకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు.సిద్దిపేటలో శ్రీనివాసా సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలను విజయవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ నాయక్, అత్యాధునిక దంత వైద్య సేవలను ప్రజలకు అందిస్తున్నారు. కేవలం క్లినిక్‌కే పరిమితం కాకుండా,తమ వైద్య వృత్తిలో సామాజిక బాధ్యతను విస్మరించకుండా ,తమ సొంత నంగునూరు మండలం గ్రామం సీతారాంపల్లి తండా గట్ల మల్యాల తో పాటు జిల్లాతో సహా అనేక మారుమూల ప్రాంతాలు,తండాల్లో తరచూ ఉచిత దంత వైద్య శిబిరాలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలను ఎన్నటికీ మర్చిపోను అని,పట్టణంలో ఆధునిక వైద్యం అందించడంతో పాటు,ఆరోగ్య సేవలు సరిగా అందని తండాలు, గ్రామాల ప్రజలకు దంత వైద్యం గురించి సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత చాలా ఆనందంగా ఉందన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన ఏసీపీ.....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



దూల్మిట్ట మండల కేంద్రంలోని నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని హుస్నాబాద్ ఏసిపి సదానందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉందని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు దూల్మిట్ట లింగాపూర్ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఏసిపి సందర్శించి పోలింగ్ కేంద్రాలలో ఉన్న వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీర రాజు, ఏఎస్ఐ సదాశివరావు, ఎంపీ ఓ మాధవ్ జాదవ్, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలే గెలుపిస్తాయి..



### హద్నూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆసీఫ్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలుపిస్తాయని హద్నూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆసీఫ్ తెలిపారు. మూడో విడత ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని హద్నూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఆసీఫ్ తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ కే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతుందన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తనను సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తో గెలుపించాలని ఆయన ప్రజలను కోరారు.

## ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

ర్యాగింగ్ కమిటీలను సక్రమంగా పనిచేసే చూడాలని కమిటీ యొక్క పేర్లు అదేవిధంగా వారి మొబైల్ నెంబర్లను డిస్పే చేస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాఎక్కడికక్కడ సెమినార్లు కండక్ట్ చేస్తూ జూనియర్ విద్యార్థులకు ధైర్యాన్ని ఇస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెంకట్రాజ్యం, బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం వేణుగోపాల్ సిపిఐ నాయకులు వడ్ల నర్సింలు, సయ్యద్ సమద,కాశి,శివ శంకర,పాముల రమేష్, పన్యాల బాబా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యర్థులు ఎక్కువమంది అభ్యర్థులు ఉంటే టోకన్ ఇచ్చి లైన్ లో ఉంచాలని పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశించారు. ఆర్ఓ, ఏఆర్ఓ రెండు కౌంటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో ఎక్కువమంది ఉండకుండా నామిని అభ్యర్థితోపాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.నామిని అభ్యర్థులు గుంపులు గుంపులుగా వచ్చి నామినేషన్ వేయకూడదని అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఆదేశించారు.

## వర్ర కుంటలో హైడ్రా ఇరిగేషన్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సర్వే ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

మాయమై పోవడానికి పాల్పడి బహుళ జాతి విల్లాల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, హైడ్రా శాఖల సమన్వయంతో కుంట ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదులను బట్టి సమగ్ర సర్వే ప్రారంభించారు. ఇరు శాఖల సర్వే రిపోర్టు ఆధారంగా కుంట ఆక్రమణకు గురైతే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హైడ్రా సీఐ బాలగోపాల్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో చెరువులు కుంటలు ఆక్రమణలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ చక్రవర్తి, సర్వేయర్ సంగీత, ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ, ఫిర్యాదుదారులు పి.లక్ష్మారెడ్డి, స్థానికులు రాజగోపాల్, అడ్వకేట్ ఠాగూర్, గ్రేటర్ ఇన్ఫ్రా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## నెట్వర్క్ సమస్యతో నిలిచిపోయిన బ్యాంక్ సేవలు.....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

మద్దూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు గురువారం నెట్వర్క్ సమస్యతో కంప్యూటర్లు పనిచేయడం లేదని బ్యాంకు ఎదుట బ్యాంక్ అధికారులు బోర్డు వేశారు. రోజంతా బ్యాంకు సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బ్యాంకు సేవలో నిలిచిపోయాయని తెలియక వివిధ గ్రామాల నుంచి బ్యాంకుకు వచ్చిన వినియోగదారులు బ్యాంకుకు సేవలు నిలిచిపోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. దీనికి తోడు గత మూడు రోజులుగా ఆడిట్ జరుగుతుందని బ్యాంకు అధికారులు మిగతా సేవలు నిలిపివేశారు. వరుసగా బ్యాంకు సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగా ఖాతాలు ఓపెన్ చేసేందుకు అభ్యర్థులు ప్రయత్నించిన ఆడిట్ పేరుతో అధికారులు బ్యాంకు ఖాతాలు ఇవ్వకపోవడం పై విమర్శలు వ్యక్తమయ్యాయి. ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి వినియోగదారులకు సేవలందించడంలో బ్యాంక్ అధికారులు విఫలమైనట్లు పలువురు మండిపడుతున్నారు.



# వ్యయ పరిశీలకుల తనిఖీకి అభ్యర్థులు/వారి ప్రతినిధులు ప్రచార ఖర్చుల పూర్తి రికార్డులతో హాజరు కావాలి

## జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకుల పరిశీలనకు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.రెండవ విడత ఎన్నికలు జరుగనున్న అందోల్, చౌటకూర్, పుల్కల్, వట్పల్లి, రాయికోడ్, ఝరాసంగం, జహీరాబాద్, మొగుడంపల్లి, కోహిర్, మునిపల్లి మండలాలకు సంబంధించి డిసెంబర్ 8 న మొదటి విడత, డిసెంబర్ 10న రెండవ విడత, డిసెంబర్ 12న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో మూడవ విడత ఎన్నికలు జరుగనున్న కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాలకు సంబంధించి డిసెంబర్ 11 న మొదటి విడత, 13న రెండవ విడత, 15న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఆయా తేదీలలో సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 నుండి 5 గంటల మధ్య ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరుకాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజాయిషీ లేనట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.2011 జనాభా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామపంచాయతీ లలో సర్పంచి అభ్యర్థి గరిష్ట వ్యయ పరిమితి రెండు లక్షల 50 వేలు కాగా, వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని , 5 వేల లోపు జనాభా గల గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయపరిమితి 1.5 లక్షలు, వార్డ్ మెంబర్ కు 30 వేలు అని తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసిల్దార్ దగ్గర అనుమతి పొందాలని , అనుమతి లేకుండా వినియోగించి నట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని ఆయన సూచించారు.రి

# అశీర్వాదించండి... అభివృద్ధి చేస్తా.

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి సారించి పరిష్కారమే లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంగారం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు. మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా రాయిపల్లి (డి) గ్రామానికి పేరు పఖ్యాతలు తీసుకవస్తానని వివరించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాయిపల్లి (డి) గ్రామాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో ఉందని, గ్రామంలో మురికి కాలువలు, సిసి రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం అయ్యాయని, గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి సర్పంచ్ గా అశీర్వాదించాలని గోవర్ధన్ రెడ్డి గ్రామస్థులను కోరారు. గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా పేరు తీసుకవస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి హామీచ్చారు.

# హిల్ట్ పేరుతో వేలకోట్ల భూముల బదిలీ కుట్ర...

## కాంగ్రెస్ పై... ప్రతిపక్షం ఆరోపణలు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

హిల్ టాప్ పేరుతో ఐదు లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, బిఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు. పటాన్ చేరు మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతం పాషా మైలారం లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు గురువారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జయరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తదితరు నేతలు పారిశ్రామిక ప్రాంతంలో పార్టీ నేతలతో కలిసి పర్యటించారు. సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ... పటాన్ చేరు ప్రాంతంలో 1188 ఎకరాలు, పాశమైలారం పారిశ్రామిక వాడలో 1495 ఎకరాలు కలిపి మొత్తం 2683 ఎకరాల పారిశ్రామిక భూములను హిల్ టాప్ పేరిట ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించాలనే ప్రయత్నాన్ని, అడ్డుకుంటాం అని ఆయన అన్నారు. వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూములను అప్పగించే కుట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న దోపిడి మైండ్ సెట్ ను బహిర్గతం చేస్తామని అన్నారు. హిల్ట్ పాలసీ అమలు చేస్తే బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడుతుందని ఆయనహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కంది పంచాయతీలో ఉత్కంఠ పెరుగుతోంది

## 100 ఓట్లు పోరును తేల్చనున్నాయా...?




**కంది సూర్య మేజర్ న్యూస్.**

కంది మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతోంది. సుమారు 7000 ఓటర్లు కలిగిన పంచాయతీలో బి ఆర్ఎస్%–%కాంగ్రెస్ మధ్య పోరు హెూరాహెూరీగా మారింది. బి ఆర్ఎస్ అభ్యర్థి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి చిన్న సాయి శ్రీరామ్ గ్రామమంతా ప్రచారాన్ని అగ్గి రాజేశారనే చెప్పాలి.గ్రామంలో ఎవరికీ స్పష్టమైన పైచేయి లేకపోవడంతో గెలుపు తేడా కేవలం 100 ఓట్లకు పరిమితమయ్యే అవకాశం ఉందని స్థానిక రాజకీయాల పట్ల అవగాహన ఉన్నవారు అంచనా వేస్తున్నారు. గ్రామస్తులతో సన్నిహితంగా మెలగడం, ప్రతి వర్గానికీ చేరువ కావడం ం ఈ ఇద్దరు అభ్యర్థులు చేసిన వ్యూహం పోరును మరింత కఠినంగా మార్చింది.కందిలో ఓటరు సమీకరణలు రోజువారీ మారుతూ ఉండటం రెండు పార్టీల శిబిరాల్లో ఆత్రుతను పెంచుతోంది. అభివృద్ధి హామీలు, వ్యక్తిగత పట్టు, కుటుంబ సంబంధాలు ం మూడు కాలమ్స్‌పై ప్రచారం తిరుగుతున్నదని తెలుస్తోంది.బి ఆర్ఎస్ శిబిరం మోహన్ రెడ్డి అనుభవం, గ్రామంలో ఉన్న పాత కేడర్‌ను నమ్ముకుంటుండగా%ౌ% కాంగ్రెస్ శిబిరం చిన్న సాయి శ్రీరామ్ యువాదిక్యాన్ని, స్థానిక ప్రజాభిమానం తమకు అనుకూలిస్తుందని విశ్వసిస్తోంది.నిర్ణయం 11న గత కొన్ని రోజుల్లో జరిగిన బలమైన ప్రచారంతో రెండు పార్టీలూ చివరి దశకు సిద్ధమవుతున్నాయి. పోలింగ్ రోజు ఏ చిన్న మార్పు కూడా ఫలితాలను పూర్తిగా మార్చే అవకాశముందని నేతలు చెబుతున్నారు.కంది ప్రజలు ఎవరికి పట్టం కడతారన్నది డిసెంబర్ 11నే తేలనుంది. అప్పటివరకు కందిలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రైతుకు రైతు రత్న ఆర్గానిక్ అవార్డు..

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించిన మహా కిసాన్ మేళాలో నిజాంపేట మండలం కల్వకుంటకు చెందిన రైతు రత్నగారి మహేందర్ రెడ్డి 'రైతు రత్న ఆర్గానిక్ ఫార్మింగ్ అవార్డు'ను అందుకున్నారు. ఎమ్మెస్ రెడ్డి, చిన్నారెడ్డి, రిటైర్డ్ జేడీఏ కృపాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆయనకు అవార్డును అందజేశారు. ఆర్గానిక్ పంటల వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఇలాంటి ఉత్తమ రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వక్తలు తెలిపారు.



# డ్రగ్స్ పరిశ్రమను మూసివేయాలని మంత్రికి విజ్ఞప్తి...



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని హెటిరో డ్రగ్స్ పరిశ్రమను మూసివేయాలంటూ దోమడుగు రైతులు గురువారం మంత్రి దామోదర రాజనర్సింహా ను కలిసి వినతి పత్రం ఇచ్చి బివిజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దోమడుగు కాలుష్య పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ... మేము దోమడుగు రైతులం, నెలల తరబడి ఈ పరిశ్రమల నుండి వచ్చే రసాయనాలతో నిత్యం అనారోగ్యాల పాలవుతున్నాం. పరిశ్రమల నుంచి వస్తున్న రసాయన వ్యర్థాల వల్ల నీరు, గాలి ,కాలుష్యం తీవ్రమైంది. గ్రామాలను ఆనుకోనున్న చెరువుల్లో,బోర్లలో కలుషిత నీరు చేరడంతో, ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పంట భూములకు చేరుతున్న రసాయన వ్యర్థాల కారణంగా దిగుబడులు తగ్గుతున్నాయని వారు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. దోమడుగు గ్రామంలో పిల్లలకు వృద్దుల్లో చర్మ వ్యాధులు శ్వాస సమస్యలు పెరిగాయని మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళామని వారు తెలిపారు. పరిశ్రమలు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని గత నెల రోజుల నుండి నిరసన దీక్షలు చేపట్టామని తెలిపారు. దోమడుగు ఆనుకొని ఉన్న డ్రగ్స్ పరిశ్రమలపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ మంత్రికి వేడుకున్నామని తెలిపారు. నిత్యం ఘాటైన వాసనలతో హెటిరో పరిశ్రమతో సహజీవనం చేస్తున్నవని తెలిపారు. నల్లకుంట చెరువు పూర్తిగా రసాయనా వ్యర్థాలతో నిండిన వాటర్ తీసుకొని, మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి తెలియజేశామని తెలిపారు. పరిశ్రమల పై తొందరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని దోమడుగు రైతులు తెలిపారు. హెట్రో పరిశ్రమను మూసివేసే వరకు మా పోరాటం కొనసాగిస్తాం అని తెలిపారు. కాలుష్య పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల భూముల్లో మైనింగ్ సర్వేను అడ్డుకున్న రైతులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని దాదిగూడెం గ్రామ శివారులో అంత ఇచ్చారు అనుకొని ఉన్న సర్వేనెంబర్ 829లో గురువారం జిల్లా మైనింగ్ అధికారులు సమాచారం లేకుండా సర్వే చేపట్టడాన్ని గ్రామస్తులతో కలిసి రైతులు అడ్డుకున్నారు. తమకు సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. తాసిల్దార్ సూచన మేరకు సర్వే చేస్తున్నట్లు మైనింగ్ అధికారులు తెలుపగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే గత రెండు సంవత్సరాలుగా రైతుల భూములపై హైకోర్టు మైనింగ్ కోర్టులలో పోరాటం చేస్తున్న విషయం మీకు తెలియదా అని అధికారులపై మండిపడ్డారు. కంకర క్వారీలకు మైనింగ్ మాఫియా యజమానులకు రైతుల భూములు ఇవ్వడానికి సర్వే చేస్తున్నారా అని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో చేసేదేమీ లేక మైనింగ్ అధికారులు అక్కడి నుంచి వేణు తిరిగి వెళ్లిపోయారు. కార్యక్రమంలో దాదిగూడెం, రాళ్లకత్వ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యాలపై ఆగ్రహం... బిజెపి శ్రేణుల రాస్తారోకో....

## రేవంత్ వ్యాఖ్యల అప్రతిష్ట... రహదారిపై రాస్తారోకో బిజెపి ఆందోళన...బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు ఆడేల్లి రవీందర్...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

హిందూ దేవుళ్ళపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యువమోర్చా అధ్యక్షులు ఆకాష్ ఆధ్వర్యంలో బీరంగూడ గుట్ట కామాను దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడేల్లి రవీందర్ మాట్లాడుతూ...... ప్రతి దేవుడు ఒక ప్రత్యేక శక్తిని జీవన సూత్రాన్ని సూచిస్తాడు అదే గణేశుడు విగ్నేశ్వరుడు లక్ష్మీదేవి ఐశ్వర్యం శివుడు సంహారం సృష్టి సమతుల్యం అందిస్తుంది. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో హిందూ సమాజం తరిమి కొడతారని ఆయన హెచ్చరించారు. హిందూ ధర్మంలో దేవుళ్లను ధార్మికత నీతి సద్గుణాల ప్రతీకలను పూజిస్తాం అని తెలిపారు. హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయని ఆయన అన్నారు. దేశ సంప్రదాయాలకు అవమానంగా చేసే వ్యాఖ్యలను ప్రజాస్వామ్యంలో సహించబోమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ పరమేశ్వర్ రెడ్డి ప్రభాకర్ స్వప్న తులసి రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలో దత్తాత్రేయ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక దత్తాత్రేయ ఆలయంలో జరిగిన జయంతి వేడుకల్లో మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దత్తాత్రేయ స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి ప్రవీణ్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెంటారెడ్డి, శ్రీను, సత్తయ్య, ఉత్సవ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామం మా లక్ష్యం' గొల్లపల్లి

## అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్

## మీ ఆశీర్వాదాలు ఒక్క అవకాశంగా కావాలి

## గ్రామాభివృద్ధి, యువత పాత్రపై సందేశం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలకు నమస్కరించి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మీలో ఒకడిగా ముందుకు వస్తున్నానని ఆయన వెల్లడించారు."మన గొల్లపల్లిని ఆదర్శ గ్రామంగా నిలబెట్టాలి. అభివృద్ధిని, సంక్షేమాన్ని గ్రామంలోని ప్రతి ఇంటికి చేరవేయాలి. యువత రాజకీయాల్లోకి రావడం వల్లే గ్రామాలు మార్పు దిశగా సాగుతాయి. అందుకే మీ ఆశీర్వాదాలు ఒక్క అవకాశంగా కావాలి" అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.తండ్రి సమానులు, తల్లి సమానులు, సోదర%-%సోదరీమణులందరికి నమస్కరిస్తూ, తమ ఓటుతో తాను విజయం సాధించే అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. "మీ మద్దతు ఉంటే గొల్లపల్లిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లగలుగుతాము. గ్రామాభివృద్ధే నా ఏకైక లక్ష్యం" అని ఆయన తెలిపారు.సామాజిక సమగ్రత, పారదర్శకమైన గ్రామ పాలన, యువతకు అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నట్లు అభ్యర్థి పేర్కొన్నారు.తాను పోటీ చేస్తున్న గుర్తు 'కత్తెర' అని, గ్రామ ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.



# దత్త జోలిలకు బిక్ష వేయడం నా అదృష్టం.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

దత్తాత్రేయ జయంతి సందర్భంగా సదాశివపేట లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ దత్త జోలిగా వచ్చిన మహిళలకు ధనం మరియు దాన్య రూపంలో సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అభిషేక్ పాటిల్ మాట్లాడుతూ దత్త జోలిగా వచ్చిన మహిళ మణులకు బిక్ష రూపం లో వేయడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్య లో పాల్గొన్నారు.



# పుస్తకాల పక్కన క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం...

**చదువుతోపాటు క్రీడలు... విద్యార్థులకు విజయద్వారం...**

**విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి క్రీడలే ఆధారం...**

**నియోజకవర్గస్థాయి ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీలను...**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు..**





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పటాన్చెరువు నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల క్రీడా పోటీలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడాల అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తూనే ఉంటా అని అన్నారు. ఆధునిక వసతులతో స్టేడియాలు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు. సమాజంలో యువతులు శక్తి సౌహార్థం పెంచేందుకు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలలు కళాశాలల వద్ద క్రీడా ప్రమాణాలు పెంచి ప్రతిభ వేదికలు కల్పించాలని ఆయన తెలిపారు. క్రీడల ద్వారా అటవీ కాసం మాత్రమే కాదు సమూహబంధం నాయకత్వ నైపుణ్యాలు కూడా అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విజయ్ కుమార్ రాఘవేంద్ర రెడ్డి సాయి తేజ ప్రభాకర్ రెడ్డి ఎస్సై మహేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కంగ్టి సర్పంచ్ అభ్యర్థిగా నర్సింలు నామినేషన్

**కంగ్టి, మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన కంగ్టి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి నర్సింలు నామినేషన్ దాఖలు చేశారు. కంగ్టి గ్రామం బిసి జనరల్ కేటాయించడంతో యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి నర్సింలు పేరును ఖరారు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని, కంగ్టి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా పేరు తీసుకవస్తానని, గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు నాయకులు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా వీరశైవ సమాజం జిల్లా కమిటీలో మీడియా అధికార ప్రతినిధిగా మాడపు శరత్ బాబు (శ్రీను) ఎన్నికైన సందర్భంగా జర్నలిస్టు వర్గం శుభాకాంక్షలు తెలిపింది.ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ వీరశైవ సమాజ అభివృద్ధికి శరత్ బాబు చేస్తున్న సేవలు ఎంతో అవసరమని ప్రశంసించారు. సమాజ కార్యకలాపాలను విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, మీడియా కుటుంబ సభ్యులతో పాటు ఇతర మీడియా వర్గాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు.వీరశైవ సమాజ గొప్పతనాన్ని మరింతగా విశ్వవ్యాప్తంగా విస్తరించేలా శరత్ బాబు కృషి కొనసాగించాలని జర్నలిస్టు మిత్రులు అభిలషించారు.

# సంగారెడ్డి మెడికల్ కాలేజీలో పంజా విసిరిన ర్యాగింగ్ భూతం

**తోటి విద్యార్థి పై సీనియర్ విద్యార్థుల దృశ్చర్య**




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ భూతం పంజా విసిరింది. జూనియర్స్ సీనియర్స్ మధ్య ర్యాగింగ్ గత కొన్ని రోజులుగా జరుగుతున్నా ప్రిన్సిపాల్ తగు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విద్యార్థులు వాపోయారు. విద్యార్థులకు ఎన్నోసార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా మంచి మాటలను విద్యార్థులు పెడచెవిన పెట్టారని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే సీనియర్ విద్యార్థి సంగారెడ్డికి చెందిన జూనియర్ విద్యార్థిపై ర్యాగింగ్ కి దిగడంతో అతను భయపడి తన అన్నకు విషయం చేరవేయగా అన్న సంగారెడ్డి చెరువు కట్టపైకి సీనియర్ విద్యార్థిని తీసుకెళ్లి దాడి చేశారు. అలాగే సీనియర్ విద్యార్థిని శాంతినగర్ లోని తమ ఇంటి వైపు తీసుకెళ్లాడు. దీంతో సీనియర్ విద్యార్థి తమ తోటి విద్యార్థులకు విషయం చేరవేయడంతో సుమారు 50 మంది సీనియర్ విద్యార్థులు శాంతినగర్ లోని జూనియర్ విద్యార్థి ఇంటిపై దాడి చేసి విద్యార్థి మరియు ఆయన తండ్రిని కొట్టేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు వారిని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు దీనిపై పోలీసులు మాట్లాడుతూ కేసు వివరాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మిలిగిర్ పేట సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ షాబుద్దిన్, గ్రామ పెద్దల ను సన్మానించిన జగ్గారెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివ పేట మండలం మిలిగిరిపేట సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాబుద్దిన్ ను జగ్గారెడ్డి సన్మానించారు. షాబుద్దిన్ తో పాటు ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ఏషోబు, ఉషయ్య, హన్మం త రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, యాదయ్య, నారాయణ, సంజీవ రెడ్డి, దానయ్య, యాధుల్ లను జగ్గారెడ్డి సన్మానించారు. మిలిగిరి పేట గ్రామ అభివృద్ధి కి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఏకగ్రీవానికి సహకరించిన మిలిగిరిపెట్ గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ జూలకంటి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సిడిసి చైర్మెన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్దన్న పాల్గొన్నారు

# మృతుల కుటుంబీకులను పరామర్శించిన.. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...



**ఉమ్మడి జిల్లా బ్యూరో**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో నిదుంపలపల్లి గ్రామ వాస్తవ్యులు మాజీ ఎం పి టి సి వెంకటస్వామి తల్లి సత్తమ్మా మరణించిన విషయం తెలిసికొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుంపలపల్లి గ్రామ వాస్తవ్యులు రామచంద్ర రెడ్డి తల్లి చంద్రకళ మరణించగా వారి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కుమ్మరి బాలమల్లు అనారోగ్యంతో బాధపడుతూ ముస్తాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం రోజున చైర్మన్ వెంకటయ్య అతనిని పరామర్శించారు. అలాగే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకులు బోయ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ ఉల్లెంగల నవ్య-నరేష్, ఉడిది రాజు పాటు నాయకులు మాజీ కౌన్సిలర్లు ఆస స్వామి యాదగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలకిషన్ ఇతరులు ఉన్నారు.



# సి ఐ టి యు రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి..




**ఉమ్మడి జిల్లా బ్యూరో**

సి ఐ టి యు తెలంగాణ రాష్ట్ర 5వ మహసభను బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో సి ఐ టి యు కార్యాలయంముందు వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగిందన్నారు. అనంతరం సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ కార్మిక ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న సి ఐ టి యు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు ఈ నెల 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న మెదక్ పట్టణంలో జరిగే కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభకు కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగసభకు ముఖ్యతిథీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బి వి రాఘవులు సి ఐ టి యు అఖిలభారత అధ్యక్షురాలు కే. హేమలత సి ఐ టి యు అఖిల భారత కోశాధికారి ఎం. సాయిబాబు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ మహాసభలకు అంగన్వాడీ ఆశా బీడి గ్రామ పంచాయతీ మున్సిపల్ విద్యుత్ మెడికల్ %డ% హెల్త్ మధ్యాహ్న భోజన మెప్మా, ఆర్పి వి ఓ ఏ ఆటో హామాలీ భవన నిర్మాణ పరిశ్రమలకార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు. ఈ కోడ్ ల వలన కార్మికులు అనేక హక్కులను కోల్పోయి బానిసలుగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న దరులకు అనుకూలంగా కనీస వేతనాలు నెలకు 26000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుం దని తెలిపారు. డిసెంబర్ 7 న జరిగే బహిరంగ సభకు సిద్ధిపేట జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్,సిఐటియు నాయకులు నాగరాణి బత్తుల రాజు మహేష్ నాగరాజు బట్టు ఎల్లం సాజిద్ సంతోషి,స్వరూప పద్మ, బాబాయ్ జ్యోతి పోశవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఎస్సి సర్టిఫికెట్ పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఉమ్మడి జిల్లా బ్యూరో**

తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలను పెట్టి ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని, తమ ఎస్సీ కులానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో పంచాయితీ ఎన్నికల్లో తాము ఓట్లు వేయమంటూ ఇబ్రహీంపూర్ గ్రామ ఎస్సీ కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నారాయణరావుపేట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎస్సీ కులస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి దాసరి కులానికి చెందిన కొందరు వ్యక్తులు తప్పుడు ఆధారాలు చూపి ఎస్సీ వర్గానికి చెందిన వారిగా కుల ధ్రువీకరణ పత్రాలు పొందారని, వాటిని అడ్డు పెట్టుకుని ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆ కుల ధ్రువీకరణ పత్రాన్ని పెట్టుకొని, తమ ఎస్సీ వర్గానికి వచ్చిన రిజర్వేషన్ల వార్డు స్థానాలకు నామినేషన్లు వేశారని అన్నారు. గతంలో వారు బీసీ వార్డు స్థానాలకు పోటీ చేశారని అన్నారు. అర్హులైన తమకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను వినియోగించుకోరాకుండా బీసీ కులానికి చెందిన వ్యక్తులు నామినేషన్ వేయడం సరికాదని, ఈ విషయంపై ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు విన్నవించిన ఎలాంటి పరిష్కారం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ వర్గం ఓట్లు స్వచ్ఛందంగా బహిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవయ్య, రోమాల కనకయ్య, కోడూరి చిన్న దేవయ్య, గంగాపురం అశోక్, రోమాల నర్సయ్య, చిన్న నర్సింలు, శ్యాగ సుమన్, లక్ష్మి, సాయవ్వ, పుష్పలత, లత, ఎల్లవ్వ, ప్రమీల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ అభ్యర్థిగా ముత్తగారి సునీత, శ్రీనివాస్ నామినేషన్ దాఖలు.

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

చేర్యాల మండలం నాగపురి గ్రామ పంచాయతీ సి.పి .యం . సర్పంచ్ అభ్యర్థి గా ముత్తగారి సునీత, శ్రీనివాస్ లు నాగపురిలో నామినేషన్ దాఖలు స్వీకరణ కేంద్రంలో గురువారం నామినేషన్ దాఖలు చేసారు .వారు మాట్లాడుతూ నాగపురి గ్రామ ప్రజలు తమను ఆదరించి తమ అమూల్యమైన ఓటు వేసి ఆదరిస్తే ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవ చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించుటకై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈనెల 17న జరిగే ఓటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమం%-%లో సి.పి .యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ ,నాయకులు మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనకయ్య, మోకు ఇంద్రం, దండ్ల రమేష్,గందాల బాలు, దండ్ల కొమురయ్యా,జిడాల చంద్రయ్య, ప్రకాష్, నగేష్,కిరణ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు



# దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుదాం

## మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి





కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): మనమందరం కలిసికట్టుగా పనిచేస్తూ దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపుదాం అని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాల కేసముద్రం నందు దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ..... దివ్యాంగులు అంటే దేవుడు ఇచ్చిన ప్రత్యేకమైన ప్రతిభలు దివ్య శక్తులు కలవారు అని, దివ్యాంగులను సానుభూతితో కాకుండా గౌరవంతో చూడాలని అన్నారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో తమ పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్,రీడర్ అలవెన్స్,గర్ల్స్ స్టైపండ్ తదితర అలవెన్సులు ప్రభుత్వం అందుతాయని తెలిపారు. ఇంకా ఏమైనా పిల్లల పట్ల సందేహాలు ఉంటే మండల ఐఆర్పి ఉపేందర్ ను, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కపిల్ ను సంప్రదించాలని ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు. అనంతరం మండల ఐఈఆర్టీ ఉపేందర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు అవకాశాలు ఇవ్వడం వల్ల ప్రతి ఒక్కరూ ప్రతిభావంతులుగా తయారవుతారని, మండలంలో అందించే ప్రత్యేక క్యాంపులను, అలిన్కో క్యాంపులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవల అలింకో క్యాంపు ద్వారా 12 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ చేశామని,అలాగే మరో 10 మంది విద్యార్థులకు రాబోయే క్యాంపు ద్వారా ఉప కరణాలు అందించబడ తాయని తెలిపారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కపిల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్యాశాఖ నుంచి వచ్చే సదుపాయాలతో పాటు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా వచ్చే సదుపాయాలను అందిపుచ్చుకోవాలని, నిరామయ హెల్త్ కార్డులను పొందాలని,వారి వైకల్యాలను తగ్గించడానికి ఉచిత శస్త్ర చికిత్స క్యాంపులను సద్విని యోగం చేసుకోవాలని ఆయన దివ్యాంగుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తో పాటు కేసముద్రం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దేవ్ సింగ్, చైతన్య నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమేష్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, సీఆర్పీలు నేరెళ్ళ పద్మ,సుల్తానా,నాగమణి, స్వాతి,రవి,మెసెంజర్ బానోతు బిక్షపతి,పాఠశాల ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్లు పెంచాలి



కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్లు పెంచాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ లోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యవసర సరుకులను సకాలంలో హమాలి కార్మికులు చేరవేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుకూలంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలి రేట్లు పెరుగనున్నాయని అన్నారు. ప్రభుత్వం,పౌర సరఫరా సంస్థ అధికారుల తో జరిగిన ఒప్పందం డిసెంబర్ 25వ తేదీతో ముగుస్తుందని అన్నారు. ప్రభుత్వం చొరవచూపి గతంలో మాదిరిగా జాప్యం చేయకుండా ఎగుమతి దిగుమతికి రూ.45 ఇవ్వాలని అన్నారు. నూతన గోదాములు నిర్మించి, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, బోనస్ పెంచాలని డిమాండ్ మంద భాస్కర్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు వడ్డే బోయిన లక్ష్మీ నరసయ్య, మంచాల శ్రీను,నగేష్,తాటికాయల యాకయ్య,బొంత రాజు, సాయి, గణేష్, నరేష్, రవి,బద్రు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే సస్పెండ్ చేస్తాం

## - మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్





దంతాలపల్లి,డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ బట్టు నాయక్ కోరారు. గురువారం దంతాలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఎవరు నామినేషన్ వేసిన, పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మండల శాఖ ఆదేశాలకు వ్యతిరేకంగా నామినేషన్ వేసిన వారికి నామినేషన్ల ఉపసంహరణ గడువు వరకు ఉపసంహరించుకొని పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. జిల్లా,మండల,గ్రామస్థాయి నాయకులు ఎవరైనా పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలకు గురవుతారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ లోనే సరుకులు కొనుగోలు చేయాలి

## - ఏఐసీటీయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న
## - వినతి పత్రం అందజేత

కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): వ్యాపారస్తులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్లోనే సరుకులు కొనుగోళ్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐసీటీ యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో గురువారం మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ.. హమాలీలు,బండి హమాలీలు, దడువాయిలు వ్యవసాయ మార్కెట్ మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నా రని,ఐతే వ్యాపారస్తులు వే బ్రిడ్జిల ద్వారా టన్నుల కొద్దిగా సరుకులు కొనుగోలు చేయడం, వాటికి స్థానికేతర కార్మికుల ను నియమించుకొని పనులు చేయించుకుంటు న్నారని, దీని ఫలితంగా వ్యవసాయ మార్కెట్ కు రావలసిన సరుకులు రాకపోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా స్థానికేతర కార్మికులను నియమించు కొని స్థానిక కార్మికులను క్రమేణ వెల్లగొట్టుచున్నా రని,స్థానిక కార్మికులు వలస కార్మికులుగా మారిపోవుచున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా వే బ్రిడ్జిల ద్వారా కొనుగోలు చేసే పద్ధతిని నియంత్రించాలని వ్యవసాయ మార్కెట్ ను కాపాడుకోవాలని,వ్యవసాయ మార్కెట్లోనే క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, సరుకులు మార్కెట్లో కొనుగోలు చేయకపోతే వ్యవసాయ మార్కెట్ ను కాపాడుకోవడంలో భాగంగా ఆందోళనలు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి,వేల్పుల వెంకన్న,రమణ బోయిన సురేష్, బోడ వీరన్న నాయక్,సామ శ్రీనివాస రెడ్డి,గుగులోతు రాజు, గుగులోతు లక్ష్మణ్,లీనేరడ వీరస్వామి, సాంబ, లకావతు రవి పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి



**ఉమ్మడి జిల్లా బ్యూరో**

నిజాంపేట్ మండలం కేంద్రంలో రంజిత్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు మెదక్ జిల్లా ప్రజలపై ఉండాలని కోరారు. అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందని, భక్తుల శ్రద్ధ, సేవాభావం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, మాలధారులు మరియు నిజాంపేట్ పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నాగరాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఆజిజ్, మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట స్వామి, నాయకులు కిష్ట రెడ్డి, రామ గౌడ్ మావురం.రాజు, శ్రీకాంత్ గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు...




**ఉమ్మడి జిల్లా బ్యూరో**

దత్త జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని మాణిక్ ప్రభు మందిరంలో.. సంతోషిమాత ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ పూజారులు రాయల మహేష్ శర్మ అభిలాష్ శర్మ లు ఆధ్వర్యంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు హెూమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జాము నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆయా ఆలయాలలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఐ ఆలయాలలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాణిక్ ప్రభు మందిరం ఆలయ కమిటీ సభ్యులు గాండ్ల సర్వేశ్వర్ దయానంద్ కాంతం సత్యనారాయణ ఆలయాలలో కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు..

## సర్పంచ్ అభ్యర్థిగా మౌనిక అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు....

**ఉమ్మడి జిల్లా బ్యూరో**



మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గడిపే మౌనిక అనిల్ కుమార్ గురువారం లద్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి సేవలు అందించానని నేడు జరిగే ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు.

## కడవేరుగు సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ళపల్లి రమేష్ నామినేషన్ దాఖలు.

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి తాళ్ళపల్లి రమేష్ కడవేరుగు లో ఏర్పాటుచేసిన నామినేషన్ దాఖలు స్వీకరణ కేంద్రంలో గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామస్తులతో కలిసి పూలమాలవేసి గ్రామస్తులు , పార్టీ కార్య కర్తలతో తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమను ఆదరించి తమ అమూల్యమైన ఓటు వేసి ఆదరిస్తే ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవ చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించుటకై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈనెల 17న జరిగే ఓటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

## అభ్యర్థులు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తే చర్యలు తప్పవు



### -సిఐ రేణుక రెడ్డి

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి చేసి మభ్యపెట్టిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని, సిఐ రేణుక రెడ్డి గురువారం రేగోడు మండలంలోని ఆర్.ఇటిక్యాల, దోసపల్లి,గజ్వాడ గ్రామాల్లో సిఐ అవగాహన కల్పించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోని ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పోచయ్య, పోలీస్ సిబ్బంది. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టి.లింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన పార్టీ అధ్యక్షులు



**ఉమ్మడి జిల్లా బ్యూరో**

రేగోడు మండలంలోని టి. లింగంపల్లిలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహకు కానుకగా ఇచ్చి మండలంలో పార్టీ జెండా ఎగరవేస్తామని అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచులకు ధ్రువపత్రాలు అందజేత

**ఉమ్మడి జిల్లా బ్యూరో**

పెద్దశంకరపేట మండలంలో 27 గ్రామ పంచాయతీలగాను ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఆయా స్థానాలకు ఒకే నామినేషన్ రావడంతో అధికారులు గురువారం కొత్తపేట సర్పంచ్ గా తంబి గారి పోచమ్మ. సంగారెడ్డిపేట సర్పంచ్ గా పి.బాలమని, మాడ్చెట్ పల్లి, సర్పంచ్ గా గాజు కుమార్ ఇసుకపాయల తండా ద సర్పంచ్గా దేవసౌత్ కవిత , గట్టు మ కిందితాండ పంచాయతీ సర్పంచ్ గా మనోవత్ రాజు లకు సర్పంచ్ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు అభినందించారు.

